



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం 10-08-2024 | సంపుటి : 06 | సంచిక : 321 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## హర్ ఘర్ తిరంగాను గుర్తుండిపోయే ఈవెంట్‌గా మార్చుకుందాం.. దేశ ప్రజలకు మోదీ పిలుపు



న్యూఢిల్లీ: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు యావత్తు భారతావని సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో 'హర్ ఘర్ తిరంగా' పేరిట బీజేపీ ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని జాతీయ పండగగా నిర్వహించాలని జులైలో మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొని జాతీయ పతాకంతో సెల్ఫీ దిగి.. ఆ చిత్రాన్ని హర్‌తిరంగా.కామ్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయాలని సూచించారు. ఇందులో భాగంగానే స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్నందున 'హర్‌ఘర్ తిరంగా'ను గుర్తుండి పోయే ఈవెంట్‌గా మార్చుకుందామని దేశ ప్రజలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తాజాగా పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా అందరూ త్రివర్ణ పతాకాన్ని తమ సోషల్ మీడియా ఖాతాల్లో ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకోవాలని సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ వేదికగా మోదీ ట్వీట్ పెట్టారు. 'ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో హర్‌ఘర్‌తిరంగాని మరపురాని ప్రజా ఉద్యమంగా మారుద్దాం. నేను నా ప్రొఫైల్ చిత్రాన్ని త్రివర్ణ పతాకంగా మార్చుకున్నాను. మీరు కూడా అలాగే చేసి ఈ ఉద్యమంలో నాతో చేరాలని మీ అందరినీ కోరుతున్నాను.

# కొత్త రేషన్‌కార్డులపై కీలక ప్రకటన

అమరావతి ఆగస్టు 9 :ఏపీలో కొలువుదీరిన ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చినవాటిని ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తోంది. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులను ఇస్తామని చెప్పిన హామీ అమలు దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించామని, వీటికి సంబంధించిన డిజైన్ పూర్తవగానే ప్రకటన చేస్తామని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. కొత్తగా వివాహమైనవారు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి వెంటనే ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**కిలో రూ. 150కే కందిపప్పు :** గత ప్రభుత్వం రైతులకు రూ. 1674 కోట్లను పెండింగ్ లో పెట్టిందని, వాటిని చెల్లిస్తున్నామని మనోహర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కందిపప్పు కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో కిలో రూ. 150కే అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య బాగా తగ్గాయని, అలాగే 60 లక్షల దీపం కనెక్షన్లను ప్రధానమంత్రి ఉజ్వల పథకం కిందకు మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. వాస్తవానికి ఈ పథకం కింద ఇచ్చిన గ్యాస్ కనెక్షన్లు ఆరుశాతంగా ఉన్నాయని, అదనపు నిధులను కేటాయించి గ్యాస్ కనెక్షన్ల సంఖ్యను కూడా పెంచుతామని కేంద్ర ప్రభుత్వం హామీఇచ్చినట్లు మనోహర్ పేర్కొన్నారు.

**ఎందుకో జగనే చెప్పాలి :** గత ప్రభుత్వ హయాంలో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి అక్రమంగా తరలించారని మంత్రి మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు విషయంలో కూడా రైతులకు అన్యాయం జరిగిందని, రైతులు



పండించే ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఇంటింటికీ రేషన్ పంపిణీ అంటూ అడ్డగోలుగా వ్యవహరించిన గత ప్రభుత్వం రూ. 1800 కోట్లు వృథా చేసిందని ధ్వజమెత్తారు. పింఛన్లు పెంచినందుకు లేదంటే పోలవరం పనులు ప్రారంభించబోతున్నందుకా? బడ్జెట్ లో ఏపీకి కేంద్రం సహకారం అందించినందుకా.. ఎందుకు ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలో వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని మంత్రి మనోహర్ డిమాండ్ చేశారు.

## పార్లమెంటు ఉభయ సభలు నిరవధికంగా వాయిదా



న్యూఢిల్లీ: 18వ లోక్ సభ సమావేశాలు 22 జూన్ నుంచి 9 ఆగస్టు 2024 వరకు జరిగాయిని లోక్ సభ స్పీకర్ ఓమ్ బిర్లా అన్నారు. దాదాపు 115 గంటలపాటు కార్యకలాపాలు(ప్రొసీడింగ్స్) కొనసాగాయన్నారు. బడ్జెట్ ను జూన్ 23న ప్రవేశపెట్టగా, ఫైనాన్స్ బిల్ పై చర్చ జరిగిందన్నారు. కాగా స్పీకర్ నేడు లోక్ సభను నిరవధికంగా వాయిదా వేశారు. న్యూఢిల్లీలో గురువారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా భారత రెజ్లర్ వినేశ్ ఫొగట్ పారిస్ ఒలింపిక్స్ 2024 నుంచి అనర్హత వేటు వేయడంపై ప్రతిపక్ష ఎంపీలు సభలో గందరగోళం సృష్టించడంతో రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్ ఖర్ తన కుర్చీని విడిచిపెట్టారు. తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎంపి డెరెక్ ఓబ్రెయిన్ ప్రవర్తించిన తీరును జగదీప్ ధన్ ఖర్ ఖండించారు. కాగా గందరగోళం మధ్య రాజ్యసభ కూడా నేడు నిరవధికంగా వాయిదా పడింది.

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి సన్నాహాలు

అమరావతి ఆగస్టు 9 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక ఈ హామీని నెరవేర్చడానికి ఇప్పటికే చంద్రబాబు సర్కార్ రెడీ అయింది. ఎప్పుడెప్పుడా ఉచిత బస్సు ప్రయాణం అని ఎదురుచూస్తున్న మహిళలకు తాజాగా ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శ్రావణంలో శుభవార్త చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ, రవాణా శాఖలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన ఈనెల 12వ తేదీన సీఎం చంద్రబాబు సమీక్షిస్తారని మహిళలకు ఉచిత ప్రయాణం అమలుపైన అధికారులతో చర్చిస్తారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం త్వరలోనే తామిచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని నిలబెట్టుకుంటుందని మంత్రి మండిపల్లి తెలిపారు. గత కొద్ది రోజులుగా ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం




హామీ అమలు చేస్తారని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఆగస్టు 12వ తేదీన సీఎం చంద్రబాబు రివ్యూ సమావేశంపైన ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యమైందని మంత్రి మండిపల్లి మండిపడ్డారు. కారుణ్య నియామకాలపైన చర్చించామని పేర్కొని, ఉద్యోగుల సమస్యల పరిష్కారంపైన సీఎంతో త్వరలోనే చర్చిస్తామన్నారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

### మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09-సుబ్బరాయుడు భార్య సుబ్బమ్మను మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ఘటన జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు పార్టీ ఎల్లప్పుడు తోడుగా అండగా ఉంటుందని ఎటువంటి భయాందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. అలాగే ఆళ్లగడ్డ వైఎస్సార్సీపీ నాయకుడు భూమా కిషోర్రెడ్డి అనుచరుడైన చాకలి శ్రీనివాసులును తీవ్రంగా గాయపరిచిన ఘటనలో బాధితున్ని అతని కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని తెలిపారు. అనంతరం వైఎస్సార్సీపీ నాయకుడు నారపురెడ్డిని కలిసి ధైర్యం ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి బుగ్గన రాంజేంద్రనాథరెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్బాష, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ,ఎస్వీ మోహన్ రెడ్డి, కంగాటి శ్రీదేవి, నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పీపీ మధు సూధన్ రెడ్డి, శిల్పా భువనేశ్వర్ రెడ్డి భూమా కిషోర్ రెడ్డి, ఆదిరెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా. శశికళారెడ్డి, వైఎస్సార్సీపీ ఉమెన్ రీజనల్ కోఆర్డినేటర్ గాజుల శ్వేతారెడ్డి, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు. మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సీతారాంపురం గ్రామంలో టీడీపీ నాయకులు తమ ఆదిపత్యం కోసం వైఎస్సార్సీపీకి మద్దతు తెలిపిన సుబ్బరాయుడును, నారపురెడ్డి, పెద్దిరెడ్డి, మరి కొందరిని హత్యచేయాలని పథకం పన్ని పెద్ద సుబ్బరాయుడిని అత్యంత దారుణంగా రాడ్లు, కత్తులతో దాడి చేసి హత్యగావించడం



ఎంతో బాధాకరం అన్నారు. అయితే గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఉందని ఘర్షణ వాతావరణం ఉందని తెలిసినా అదనపు పోలీస్ భలగాలను ఎందుకు పంపలేదో చెప్పాలన్నారు. ఈ ఘటన చంద్రబాబు, లోకేష్, స్థానిక ఎమ్మెల్యే అండదండలతో స్థానిక టీడీపీ నాయకుడు బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి సాక్షత్తు ఎస్ఐ సమక్ష్యంలో సుబ్బరాయుడును హతమార్చడం, అడ్డువచ్చిన సుబ్బరాయుడు భార్య సుబ్బమ్మపై దాడి చేసి గాయపరిచారన్నారు. హత్య చేసిన వారిపై మరియు చేయించిన వారిపై కేసులు ఎందుకు పెట్టలేదో పోలీసు అధికారులు చెప్పాలన్నారు. హత్య జరుగకముందు జరిగిన తర్వాత బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేకు ఫోన్లు చేయలేదా?...వారి కాల్ రికార్డులు పరిశీలించాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనల్లో అన్నీ ఇలాగే జరిగాయన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిన పరిస్థితి నెలకొన్నదన్నారు. నాయ్య స్థానంలో బాధితుల పక్షాన పోరాటం చేస్తానని బాధితుల పక్షాన అండగా నిలుస్తామని చెప్పారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారు. లోకేష్ రెడ్ బుక్ పాలనను రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో చేస్తున్నారన్నారు.

# వక్ఫ్ బిల్లుపై అభ్యంతరం..

### జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు 21 మంది పేర్లను ప్రతిపాదించిన కేంద్రం



న్యూఢిల్లీ: వక్ఫ్ (సవరణ) బిల్లు 2024ను కేంద్రం గురువారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. వక్ఫ్ ఆస్తులను నియంత్రించే అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్లకు దఖలుపరిచే విధంగా సవరణలు ప్రతిపాదించడం వివాదాస్పదమైంది. అంతేకాకుండా మహిళలతోపాటు, ముస్లిమేతరులకు వక్ఫ్‌బోర్డుల్లో ప్రాతినిధ్యం కల్పించే ప్రతిపాదనపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ బిల్లును విపక్ష ఇండియా కూటమి పార్టీలకు చెందిన ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో వెనక్కి తగ్గిన కేంద్రం బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీ (కి పంపేందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలో తాజాగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు 21 మంది లోక్‌సభ ఎంపీల పేర్లను కేంద్రం ప్రతిపాదించింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహా రాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఇవాళ లోక్‌సభకు తెలియజే శారు. జేపీసీ సభ్యులుగా జగ దాంబికా పాల్, నిషికాంత్ దూ బే, తేజస్వి సూర్య, అపరాజిత సారంగి, సంజయ్ జైస్వాల్, దిలీప్ సైకియా, అభిజిత్ గంగోపాధ్యాయ, డీకే అరుణ, గౌరవ్ గొగోయ్, ఇమ్రాన్ మసూద్, మొహమ్మద్ జావేద్, మౌలానా మొహిబుల్లా నాద్వి, కళ్యాణ్ బెనర్జీ, ఎ రాజా, లావు శ్రీ కృష్ణ దేవరాయలు, దిలేశ్వర్ కమైత్, అరవింద్ సావంత్, సురేష్ గోపీనాథ్, నరేష్ గణపత్, అరుణ్ భారతి, అసదుద్దీన్ ఒవైసీ పేర్లను ప్రతిపాదించారు. అదేవిధంగా జేపీసీ కోసం 10 మంది సభ్యుల పేర్లను సిఫార్సు చేయాలని రాజ్యసభను కోరారు.

# సంపాదకీయం

శనివారం 10-08-2024

## వక్ఫ్ చట్టం ఏంటి?

### దీనికి వ్యతిరేకంగా వాదనలు ఏంటి?

ఇప్పుడు ఏ నోట విన్నా వక్ఫ్ బోర్డ్ గురించే చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఈ బోర్డుకు సంబంధించి ఎన్డీయే ప్రభుత్వం కొన్ని మార్పులు తీసుకువచ్చింది. దీంతో దీని గురించి తెలుసుకోవాలని అనుకుంటున్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో కీలక సవరణలు చేయబోతోంది.వక్ఫ్ చట్టంలో 40 సవరణల ప్రతిపాదనకు ఆమోదం లభించింది. పార్లమెంటులో సవరణ బిల్లు ఆమోదం పొందిన తర్వాత వక్ఫ్ బోర్డుకు ఉన్న అనియంత్రిత అధికారాలు తగ్గుతాయి. 2013లో యూపీఏ ప్రభుత్వ హయాంలో వక్ఫ్ బోర్డుకు అసాధారణ అధికారాలను అప్పగించారు. సాధారణ ముస్లింలు, పేద ముస్లిం మహిళలు, విడాకులు తీసుకున్న ముస్లిం మహిళల పిల్లలు, షియాలు, బోహ్రాలు చాలా కాలంగా చట్టంలో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ రోజు వక్ఫ్ లో సాధారణ ముస్లింలకు స్థానం లేదన్నారు. శక్తిమంతులు మాత్రమే ఉన్నారు. ఎంత ఆదాయం వస్తుందో ఎవరూ అంచనా వేయలేరు. ఆదాయం వచ్చినప్పుడు ముస్లింలకు మాత్రమే వినియోగిస్తామన్నారు. ప్రస్తుతం దేశంలో 30 వక్ఫ్ బోర్డులున్నాయి. అన్ని వక్ఫ్ ఆస్తుల నుంచి ఏటా రూ.200 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు.వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలకు మంత్రివర్గం శుక్రవారం ఆమోదం తెలిపింది. మంత్రివర్గంలో ఏదైనా ఆస్తిని వక్ఫ్ ప్రాపర్టీగా మార్చే వక్ఫ్ బోర్డు అధికారాలను అడ్డుకోవాలని మోదీ ప్రభుత్వం భావిస్తోంది. ఏదైనా ఆస్తిని 'వక్ఫ్ ప్రాపర్టీ'గా గుర్తించే వక్ఫ్ బోర్డు హక్కును పరిమితం చేయడమే ఈ సవరణల ఉద్దేశం. ఆస్తులపై చేసిన క్లెయిమ్స్ ను వక్ఫ్ బోర్డు తప్పనిసరిగా ధ్రువీకరిస్తుంది. సవరణ బిల్లు ఆమోదం తర్వాత వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, బదలాయింపులో పెనుమార్పులు చోటుచేసుకోనున్నాయి. చట్ట సవరణకు గల కారణాలను కూడా ప్రస్తావించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. జస్టిస్ సచార్ కమిషన్, కే రెహమాన్ ఖాన్ నేతృత్వంలోని పార్లమెంట్ జాయింట్ కమిటీ సిఫార్సులను ఉదహరించింది.ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం వక్ఫ్ ఆస్తుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకునేందుకు వీలు లేదు. ఈ సవరణ తర్వాత వక్ఫ్ బోర్డు తన ఆస్తిని జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో రిజిస్టర్ చేయాల్సి ఉంటుంది, తద్వారా ఆస్తి విలువ ఉంటుంది. రెవెన్యూపై విచారణ జరుపుతామన్నారు. ముస్లింలు మాత్రమే వక్ఫ్ ఆస్తులు నిర్మించుకోవచ్చనే నిబంధన కొత్త బిల్లులో ఉంటుంది. బోర్డు స్వరూపాన్ని మార్చడంతో పాటు అందులో మహిళల భాగస్వామ్యం కూడా ఉండేలా చూస్తామన్నారు. రాష్ట్రాల్లోని వక్ఫ్ బోర్డుల్లో మహిళా సభ్యులు ఉంటారు. ఒక్కో రాష్ట్ర బోర్డులో ఇద్దరు, సెంట్రల్ కౌన్సిల్ లో ఇద్దరు మహిళలు ఉంటారు. ఇప్పటి వరకు వక్ఫ్ బోర్డు, కౌన్సిల్ లో మహిళలు సభ్యులుగా లేరు. వక్ఫ్ బోర్డు లేని చోట్ల ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చు.వక్ఫ్ బోర్డుకు చెందిన వివాదాస్పద, పాత ఆస్తులను కొత్తగా పరిశీలించనున్నారు. వక్ఫ్ బోర్డు లేదా ఎవరైనా వ్యక్తులు క్లెయిమ్లు, కౌంటర్ క్లెయిమ్లు చేసిన ఆస్తులకు కూడా కొత్త సవరణ వర్తిస్తుంది. ప్రతిపాదిత చట్టం ప్రకారం.. వక్ఫ్ బోర్డు చేసే అన్ని క్లయిమ్ లను తప్పనిసరిగా, పారదర్శకంగా ధృవీకరించడం అవసరం. వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 19, 14లో మార్పులు చేయనున్నారు. దీంతో సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు రూపురేఖలు మారే అవకాశం ఉంది. వక్ఫ్ బోర్డు నిర్ణయాన్ని ఇప్పుడు హైకోర్టులో అప్పీల్ చేసుకోవచ్చు. ఇప్పటి వరకు ఈ నిబంధన లేదు. 2013లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 1995 వక్ఫ్ చట్టాన్ని సవరించి వక్ఫ్ బోర్డులకు విపరీతమైన అధికారాలను కట్టబెట్టింది. ఆస్తులను లాక్కోవడానికి వక్ఫ్ బోర్డులకు అపరిమితమైన అధికారాలు ఇచ్చేలా చట్టాన్ని సవరించారు, దీన్ని ఏ కోర్టులోనూ సవాలు చేయలేరు. సింపుల్ గా చెప్పాలంటే విరాళాల పేరుతో ఆస్తులు క్లెయిమ్ చేసుకునే అపరిమిత అధికారాలు వక్ఫ్ బోర్డుకు ఉన్నాయి. ఇది పిటిషనర్ న్యాయ వ్యవస్థ నుంచి న్యాయం కోరకుండా నిరోధించింది. దేశంలో మరే ఇతర మత సంస్థకూ ఇలాంటి అధికారాలు లేవు. వక్ఫ్ చట్టం 1995లోని సెక్షన్ 3 ప్రకారం ఆ భూమి ముస్లింకు చెందుతుందని వక్ఫ్ భావిస్తే అది వక్ఫ్ ఆస్తి. ఆ భూమి తమదేనని వక్ఫ్ బోర్డు ఎలా చెప్తుందో వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదు.ప్రస్తుతం ఏదైనా ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా ప్రకటించే హక్కు బోర్డుకు ఉంది. ఈ ఆస్తి పేద ముస్లిం ప్రయోజనం కోసం ఉంటుందనే వాదన వక్ఫ్ ఆస్తులకు ప్రత్యేక హోదా ఇచ్చామని, ఇది ఏ ట్రస్టుకు అతీతమన్నారు. 'ఔకాఫ్'ను నియంత్రించడానికి ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. ఒక వక్ఫ్ విరాళంగా ఇచ్చి వక్ఫ్ గా నామకరణం చేసిన ఆస్తిని 'ఔకాఫ్' అంటారు. ముస్లిం చట్టం ద్వారా పవిత్రమైన, మతపరమైన లేదా ధార్మికంగా గుర్తించిన ప్రయోజనాల కోసం ఆస్తిని అంకితం చేసే వ్యక్తిని వకీఫ్ అంటారు.ఏ ఆస్తినైనా క్లెయిమ్ చేసుకునేందుకు వక్ఫ్ బోర్డులకు హక్కులున్నాయని, ఈ కారణంగా చాలా రాష్ట్రాల్లో అటువంటి ఆస్తుల సర్వేలు ఆలస్యమవుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఆస్తుల దుర్వినియోగాన్ని నిరోధించేందుకు వక్ఫ్ ఆస్తులను పర్యవేక్షించడంలో జిల్లా మేజిస్ట్రేట్లను భాగస్వామ్యం చేసే అవకాశాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. వక్ఫ్ బోర్డు ఏ నిర్ణయానికైనా వ్యతిరేకంగా అప్పీల్ కోర్టు వద్ద మాత్రమే ఉంటుంది, కానీ అటువంటి అప్పీళ్లపై నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితి లేదు. కోర్టు నిర్ణయమే ఫైనల్.బోర్డు ఒక ఆస్తిపై హక్కును కలిగి ఉంటే దానికి విరుద్ధంగా నిరూపించడం చాలా కష్టం.

## ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09- నంద్యాల పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు డిఐఈఓ సునీత , కాలేజీ ప్రిన్సిపాల్ సోమశేఖరప్ప , ఉర్దూ గర్ల్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కరిముల్లా ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ బాలికల కళాశాల నందు నిర్వహించిన ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు నోటుబుక్కులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థినిలు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని వారికి కావాల్సిన సౌకర్యాలు ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తామని తెలియజేశారు . మన చదువు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుస్తుందని ప్రతి ఒక్కరు ఒక టార్గెట్ ను పెట్టుకుని చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని చదువు చెప్పిన ఉపాధ్యాయులకు అలాగే తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం అధ్యాపకులు ఫరూక్ గారికి మంచినీళ్లు సరిగ్గా రావడంలేదని తెలియజేయడంతో వెంటనే మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి మున్సిపల్ కొళాయిని ఏర్పాటు చేయాలని తెలియజేశారు. అలాగే విద్యార్థినిలు మాకు కంప్యూటర్ అలాగే టైప్ కావాలని కోరగా కచ్చితంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు . అనంతరం అధ్యాపకుల బృందం మంత్రి ఫరూక్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కి నోచుకోలేని కూరగాయలు మార్కెట్

### అశలన్ని మంత్రి ఫరూక్ పైనే



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09- :-నంద్యాల పట్టణంలో గాంధీ చౌక వద్ద ఉన్న కూరగాయల మార్కెట్ అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగానే అభివృద్ధి కి నోచుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు . ఇప్పుడు అంతా మంత్రి ఫరూక్ పైనే ఆశలు పెట్టుకున్నామని వ్యాపారులు చెబుతున్నారు . గతంలో పట్టణానికి సరిపోయే కూరగాయల మార్కెట్ ఇప్పుడు పెరుగుతున్న జనాభా కు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు . నంద్యాల పట్టణంలో దాదాపు మూడు లక్షల జనాభా ఉంది. జనబాకు తగిన విధంగా కూరగాయల మార్కెట్ లేక వినియోగదారులువ్యాపారస్తులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . నంద్యాల మున్సిపాల్టీ కి ఆదాయ వనరులు కురిపిస్తున్న కూరగాయల మార్కెట్ ను మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకులు పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. కూరగాయల మార్కెట్ లో ఉన్న మున్సిపాల్టీ రూములు శిథిలావస్థకు చేరుకున్నాయని అవి ఎప్పుడు కూలతాయోనని భయం భయంగా ఉందని అన్నారు . ఈ మద్య ఓ రూము కూడా కూలి పోయిందన్నారు . ఉన్న రూములకు టెండర్ల పిలిచిన ఎవరూ ముందుకు రావడం లేద న్నారు . నంద్యాల పట్టణానికి అన్ని హంగులతో కూడిన పట్టణ ప్రజల కు. గ్రామీణ ప్రాంత ప్రజలకు పెద్ద హోల్సేల్ మార్కెట్ ఏర్పాటుచేయాలనిస్థానికులు కోరుతున్నారు .మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ మార్కెట్పైదృష్టిసారించాలని వ్యాపారస్తులు.వినియోగదారులకోరుతున్నారు

## ఎమ్మిగనూరు పట్టణం అంబేద్కర్ సర్కిల్ లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ విజయోత్సవ వేడుకలు..




ఎమ్మిగనూరు ఆగష్టు 9 విభారె న్యూస్..ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 9 వ తేదీన ఎమ్మిగనూరు పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నందు ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ డిప్యూటీ ఎమ్మార్వో శ్రీదేవి, ఏఐసీసీ చైర్మన్ మల్లెలప్రహ్లాద్ రాజు,హైకోర్టు సీనియర్ అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సునీల్ కుమార్ హాజరయ్యారు.ముందుగా డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహం కు పులమాల వేసి నివాళులు అర్పించారు.తదనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీల అబివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేసే విధంగా ఆదివాసీలు చైతన్యం అవ్వాలి అని తెలిపారు.ఆదివాసీలను గుర్తించడం కోసం వారి హక్కులను కాపాడటం కోసం ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు. అందులో భాగంగా అడవిని నమ్ముకొని బ్రతికే ఆదివాసీ ఎరుకల హక్కుల పరిరక్షణకు ఆగస్టు 9న ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మన దేశంలో అభివృద్ధికి నోచుకోని కులాలు చాలా ఉన్నాయని,వాటి విషయంలో, ఇటీవల ఎస్ సి/ఎస్ టి వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు గొప్ప తీర్పును ఇవ్వడం జరిగిందిఎస్సివర్గీకరణతోపాటు, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఎరుకల ప్రజలు మిగతా అట్టడుగు కులాల అభివృద్ధి కొరకు ఎస్టి వర్గీకరణ కూడా మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి. అప్పుడే ఎస్సీ/ఎస్టి లలో అట్టడుగు కులాలకు సమాన న్యాయం చేసిన వారవుతాం. అదే విధంగా ఎస్సీ/ ఎస్టి రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం కూడా అమలులోకి తీసుకురావాలి. అప్పుడు మాత్రమే అణగారిన అట్టడుగు వర్గాల కులాలకు న్యాయం చేకూరి అభివృద్ధిలోకి వస్తాయి అని తెలిపారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని కోరారు. ఆదివాసుల అబివృద్ధికై ప్రభుత్వం చేపట్టవలసిన చర్యలు అనే అంశంపై భాష్యం స్కూల్ లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి కవిత,ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎరుకల కృష్ణ, బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అమరేశ్వర్, పిడిఎస్యు నాయకులు రాజేష్, బీసీ సంఘం నాయకులు అధ్యక్షులు ఎరుకల శ్రీనివాసులు కార్యదర్శి ఎరుకల బజారి, చెంచు సుంకన్న, లక్ష్మీ ,మహేష్,రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09-తెల్లవారుజామునే పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు . పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరచడానికి మున్సిపల్ అధికారులు కంకణం కట్టుకున్నారు. ప్రతి వార్డులో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతున్నారు. శుక్రవారం పట్టణంలో పలు ప్రాంతాలలో ఉదయం 5 గంటల నుంచే శానిటేషన్ పనులను పలువురు అధికారులు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి , శానిటరీ సూపర్ వైజర్ లక్ష్మీ నారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ శివ ప్రసాదరెడ్డి తెలవారకముందే సచివాలయ శానిటేషన్ సిబ్బంది సమన్వయంతో రోడ్లు, కాల్వలను శుభ్రం చేయిస్తున్నారు

## త్వరలో స్వదేశీ టెక్నాలజీ తో బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు....

### ఉచితంగా బిఎస్ఎన్ఎల్ 4జి సిమ్ కు అప్ గ్రేడ్ చేసుకోండి

### మొబైల్ నెంబర్ పోర్టబిలిటీ అద్భుత ఆఫర్లు : జిఎం రాజేష్




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 9 ఉమ్మడి కర్నూలు జిల్లా బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ జి రమేష్ శుక్రవారం డోన్ టెలిఫోన్ ఎక్స్చేంజ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ బిజినెస్ ఏరియా పరిధిలో సుమారు 400 సెల్ టవర్ల ద్వారా 4జి సేవలను దశలవారీగా అందుబాటులోకి తీసుకువస్తామని, తెలిపారు. కావున వినియోగదారులు ఇప్పటికీ తమ మొబైల్ సేవలను 2జి/ 3జి సిమ్ తో మాత్రమే ఉపయోగిస్తున్న వారికి వారి ప్రాంతాలలో 4జి సేవలను ప్రారంభించినప్పుడు అంతరాయం ఏర్పడుతుందని వారు తమ సిమ్ ను అప్ గ్రేడ్ చేసిన తరువాత 2జి/ 3జి/ 4జి మొబైల్ సేవలను నిరంతరాయంగా ఆస్వాదించవచ్చన్నారు. ప్రస్తుతం ఉన్న 2జి, 3జి సిమ్ వినియోగదారులు 4జికి అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. ప్రస్తుతం బిఎస్ఎన్ఎల్ 2జి, 3జి వినియోగదారులకు ఉచిత 4జి సిమ్ అప్ గ్రేడ్ ఆఫర్ ను ప్రవేశపెట్టింది. ఈ ఉచిత 4జి సిమ్ లు బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్లలో మరియు బిఎస్ఎన్ఎల్ ఫ్రాంచేజీలు, రిటైలర్లు, ఏజెంట్ల ద్వారా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ జి ఎం లు శ్రీను నాయక్, శ్రీనివాస రావు, సబ్ డివిజనల్ ఇంజనీర్ రాజశేఖర్ గుప్తా మరియు ఫ్రాంచైజీ ఆంజనేయులు పాల్గొన్నారు.

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన హుండీ లెక్కింపు...

కౌతాళం ఆగస్టు 9 విభారె న్యూస్...డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి పట్టెనీ గురుప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం, ఉరుకుంద 2024 శ్రావణమాసం ఉత్సవాలు సందర్భముగా శుక్రవారం అనగా తేదీ.09-8-2024న హుండీ లెక్కింపు కార్యక్రమం జరపడమైనది ఇందులో నగదు రూపంలో రూ.38,70,013/-లు వెండి: 6 కేజీల 600 గ్రాములు వచ్చినది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ చీఫ్ ఫెస్టివల్ అధికారి పాండురంగా రెడ్డి, హుండీ పర్యవేక్షణ అధికారి, యస్.వెంకటేష్, ఇన్స్పెక్టర్ ఆదోని, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఉరుకుంద సిబ్బంది, దేవస్థాన పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది,కౌతాళం పోలీస్ సిబ్బంది శ్రీ భ్రమరాంబ సేవ సమితి ఆదోని వారు పాల్గొనియున్నారు.



# రాయలసీమకు సాగునీరు త్రాగునీరు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇవ్వాలని.... సిపిఐ డిమాండ్




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి జూలై 9 డోన్ పట్టణంలోనే సిపిఐ కార్యాలయం నక్కి రామన్న భవనంలో జరిగిన పత్రిక మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు మాట్లాడుతూ నూతనంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర జన వనరుల శాఖ రూపొందించిన ప్రాధాన్యత ప్రాజెక్టులలో రాయలసీమలోని హంద్రీనీవా గాలేరు నగరి తెలుగు గంగా కెసి కెనాల్ నూతనంగా గుండ్రేవుల రిజర్వాయర్ వేదావతి సిద్దేశ్వరం అలుగునిర్మాణం కోసం ఎలాంటి ప్రతిపాదనలు చేయకపోవడం ఘోరమని తెలిపారు కృష్ణా గోదావరి నదుల ఉప్పొంగి ప్రవహిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించి ఆనంద వ్యక్తం చేయడం తప్ప పోలవరం పూర్తి అయిన తరువాత ఆదా అయ్యే కృష్ణా జలాలను వినియోగించుకొనేందుకు ఏనాడో కట్టిన సుని కేసుల ప్రాజెక్టు వెలుగోడు అలగనూరు రిజర్వాయర్లు తప్ప కనీసం 40 టిఎంసిల నిల్వచేసుకునే రిజర్వాయర్లు లేకపోవడం చాలా దారుణమని గత ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరే బటన్ నొక్కి సంక్షేమ కార్యక్రమాలకే ప్రధాన ఇస్తే నిరంతరం కరువు కాటకాలతో అల్లాడే రాయలసీమ రైతులు భూములకు సాగునీరు గ్రామంలో త్రాగునీరు అందించేందుకు అవసరమైన చిత్తశుద్ధి కనిపించడం లేదని విమర్శించారు బా చవతు ట్రిబినల్లో రాయలసీమకు కేటాయించిన 33 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు గత అనేక సంవత్సరాల పాలకులు చూసిన నిర్లక్ష్యం ఫలితంగా బచావ తుప్రభుత్వంలో కాల పరిమితం పరిమితం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ లో నీటి కేటాయింపులపై తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నీటి వివాదం ప్రారంభించని ఈ వివాదం గురించి తెలంగాణలో ప్రభుత్వం లేవనెత్తిన విచారణపై ఆంధ్ర ప్రదేశ్ వైఖరి తెలియచేయడానికి బ్రిజేష్ కుమార్ ఇచ్చిన గడువు మరోవారం రోజుల్ల ముగియనున్న నేపథ్యంలో కృష్ణా జలాలపై బచావత్ ట్రిబ్యునల్ ఆంధ్రప్రదేశ్ కు కల్పించిన హక్కులను కాపాడి ముఖ్యంగా రాయలసీమకు కరువు నివారణ కోసం ఇప్పటికైనా ప్రయత్నించాలని అందుకోసం గుండ్రేవుల వేదవతి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కోసం గతంలో టిడిపి ప్రభుత్వం హంద్రీనీవాకు ద్వారా కర్నూల్ జిల్లాలో 106 చెరువులు నింపేందుకు ఇచ్చిన హామీని విఫ్లమైన నేపథ్యంలో ఇప్పటికైనా హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా చెరువుల ను నింపడం వేదవడే ప్రాజెక్టులను హంద్రీనీవా ప్రాజెక్టులకు అనుసంధానం చేసి చెరువులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రాయలసీమకు సాగునీరు త్రాగునీరు ఇచ్చేందుకు ప్రధాన్యత నిస్తే వ్యవసాయ రంగానికి అభివృద్ధి ద్వారా రాయలసీమ అభివృద్ధి వేగంగా చెందుతుందని తెలిపారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత నంద్యాల జిల్లాలో అత్యాచారాలు రౌడీ యుజం పెరిగిపోయిందని మాదకద్రవ్యాలు వేసనముతో శాంతి భద్రతలు లోపించాయని గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ఈ ప్రభుత్వములో మార్పు వస్తుందని ప్రజలు కోరుకున్నారు దురాచారాలు వారు నెరవేర్చలేదని తక్షణమే శాంతి భద్రతలను కాపాడుకోవాలని డోను ప్రాంతాల అభివృద్ధిలో ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం రుద్రాక్ష గుట్టలో నివాస గృహాలు నిర్మించుకున్న పేదలు గత ఆనాటి రాష్ట్ర మంత్రికి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిసహకరించి ఇండ్ల స్థలాలను అప్పగిస్తే ఆ స్థలాలను తిరిగి పేదలకు ఇవ్వకపోవడం దారుణమని 2009 కు ముందు ఉన్న ప్రభుత్వంలే తిరిగి డోన్ లో గెలుపొందిన టిడిపి శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డిప్రభుత్వం తరపున ఇంటి స్థలాలు ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య రాధాకృష్ణ డోన్ పట్టణ కార్యదర్శి బినారాయణ మండల సహాయ కార్యదర్శిలు వరదరాజులు హుస్సేన్ పీరా పాల్గొన్నారు

# మరమ్మత్తుల నిమిత్తం కరెంటు బంద్..



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 9 డోన్ పట్టణంలోని సబ్ స్టేషన్ లో మరమ్మతులు కారణంగా పట్టణంలోని కొత్త బస్టాండ్,డేవిడ్ నగర్,మాదన్న నగర్, ఇందిరా నగర్, నెహ్రూ నగర్,కొత్తపేట, కృష్ణానగర్,పండరినగర్,పాతపేట, పాత బస్టాండ్,సుందర్ సింగ్ కాలనీ, పోలీస్ స్టేషన్,కొండపేట, ప్రభుత్వ ఐటిఐ, ఓనీరో స్కూల్, వెంకట నాయన పల్లి రోడ్డు, సాయి నందన్ ప్రాంతాలలో ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు కరెంటు ఉండదని ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు. పట్టణ ప్రజలు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# పూర్వపు మిత్రుల ఆనందోత్సాహం...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 9 శుక్రవారం 28 సంవత్సరాల తర్వాత పూర్వ మిత్రులు ఆనందమహోత్సవాలు... శ్రీకన్యకా పరమేశ్వరి పాఠశాలలో 1995 -96 సంవత్సరంలో పూర్వ విద్యార్థులుగా ఉన్న వీరు చిన్ననాటి మిత్రుడు అయిన గోపాల్ ఇంటి గృహప్రవేశానికి అందరూ కలిసి రావడంతో నాటి చిన్ననాటి స్నేహితులు అంతా ఆనందంతో ఒకరు కలుసుకొని శుభాకాంక్షలు తెలుపుకొని నాటి జ్ఞాపకాలను నెమరువేస్తూ కుశల ప్రశ్నలు అడుగుతూ సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. చిన్ననాటి మిత్రులైన కొందరు వివిధ శాఖల్లో కొందరు బిజినెస్ లో పనిచేయడం చాలా బాగుందని కె. రవికుమార్,డాక్టర్అమర్నాథ్ రెడ్డి. శాంతి లాల్, రియాజ్, శివ, టీవీ సత్యం,విశ్వనాథ్,సంజీవ్,పురుషోత్తం ఆనందం వ్యక్తం చేశారు.

## భాను సప్తమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు..

కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 09 విభారె న్యూస్..భాను సప్తమి(11-08-2024 సప్తమి తిథితో కూడుకున్నటువంటి ఆదివారము నాడు శ్రీ సూర్య నారాయణ స్వామి వారిని పూజించడం అభిషేకించడం హోమాన్ని ఆచరించడం ఎంతో శ్రేష్టమైనది.ఈ భాను సప్తమి పర్వకాలము నాడు సూర్యనారాయణ దేవాలయము నందు స్వయంగా భక్తాదులు సూర్య స్పటికములకు అభిషేకములు ,అరుణ హోమములు చేసుకొనవచ్చును.భక్తాదులకు గమనిక దూర ప్రాంతాల వారు ,రాలేని వారు అభిషేకము కొరకు గోత్రనామములు నమోదు చేసుకొన వచ్చును.భాను సప్తమి పూజా రుసములు ,సమయములు. 1)సూర్య అభిషేకము-300 రూ..( ఉదయం 6:00 నుండి 9:00 గంటల వరకు అభిషేకములు జరుగును. 2)అరుణ హోమము-3,500 రూ..( ఉదయం 10:30 గంటలకు హోమం ప్రారంభమగును)భాను సప్తమి వివరములకు సంప్రదించగలరు.జి. వినయ్ కుమార్ శర్మకృష్ణ యజుర్వేద క్రమ పండితులుసెల్:- 8919495919దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్:8896123777

# ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడీ.....




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-జూలై 9 డోంట్ పట్టణంలో పుట్టగొడుగుల ప్రవేట్ విద్యాసంస్థలు పుట్టక వస్తు సరైన మౌలిక సదుపాయాలు కనీస విద్యార్హత లేని ఉపాధ్యాయులతో ప్రవేట్ పాఠశాలను పెట్టి వేల రూపాయలు ఫీజుల దోపిడీకి పాల్పడుతుంటే వాటిని కట్టడి చేయాల్సిన విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఇచ్చేటువంటి ముడుపుల మత్తులో మునిగి తేలుతున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎమ్.ఆర్ నాయక్, మాజీ విద్యార్థి సంఘం నాయకులు నక్కీ శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ డోన్ మండల ప్లీనరీ సమావేశం జే.అశోక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎమ్.ఆర్. నాయక్,మాజీ విద్యార్థి సంఘం నాయకులు నక్కి శ్రీకాంత్ మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం పాఠశాలలు తెరిచి రెండు నెలలు పూర్తవుతున్న పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు అందించడంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధించడానికి అవసరమైన ఉపాధ్యాయులు లేకపోవడం దౌర్భాగ్యం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ఇకనైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు అన్నారు జిల్లాలో కార్పొరేట్ గద్దలు విద్యార్థుల నుంచి గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 40% పైబడి ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచిన పట్టించుకోని జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల రక్తపు మాంసాలతో విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం ఫీజుల దోపిడీతో మేడలు కడుతున్నారని ప్రభుత్వానిబంధనలు ఏ ఒక్కటి పాటించని కొన్ని ప్రైవేట్ పాఠశాల లో మౌలిక సదుపాయాలు క్వాలిఫైడ్ టీచర్స్ లేకపోయినా ఫీజులు మాత్రం వేలలో దోచుకు తింటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ నెంబర్ 117, 77 లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మూసివేసిన సంక్షేమ హాస్టల్స్ ని వెంటనే తిరిగి ప్రారంభించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,ప్రభుత్వ ఐ.టి.ఐ లలో మధ్యాహ్న భోజనం పథకాన్ని తిరిగి ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కరం కోసం, ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం రాబోవు రోజుల్లో పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు విజయ్ నాయక్, మనోజ్, అక్బర్,మాబు, శ్రీకాంత్,మహేష్,నవదీప్, సురేష్,రంగ నాయక్, రోషన్, వినోద్,సతీష్,విష్ణువర్ధన్, కృష్ణమోహన్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే నెం.1 క్రిమినల్ లీడర్ వైఎస్ జగన్

**సిబిఐ కోర్టుకు వెళ్లకుండా ఉండేందుకే ప్రతి శుక్రవారం ఒక కార్యక్రమం**
**జగన్ పై మంత్రులు, ఎమ్మెల్యేల ఫైర్**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09-దేశంలోనే నెం.1 క్రిమినల్ లీడర్వైఎస్ జగన్ అని నేషనల్ మీడియా చెప్తోందని, సిబిఐ కోర్టుకు వెళ్లకుండా ఉండేందుకే ప్రతి శుక్రవారం ఏదో ఒక కార్యక్రమాన్ని జగన్ ఏర్పాటు చేసుకుంటున్నాడని రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి , ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి , గిత్త జయసూర్య , టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ లు విమర్శించారు.నంద్యాలలోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి , ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ , బుడ్డా రాజశేఖర్ రెడ్డి , గిత్త జయసూర్య జగన్ పై విరుచుకుపడ్డారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలకు, హత్యా రాజకీయాలకు దూరంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు క్లియర్గా చెప్పారన్నారు. జగన్ ఇకనైనా హత్యా రాజకీయాలపై మాట్లాడటం మానుకొవాలని, రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడితే బాగుంటుందని మంత్రి ఫరూక్ హితవు చెప్పారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉన్నాయన్నారు. జగన్ పాలనలో 2,686 హత్యలు జరిగాయని, ఆయనపై కూడా కేసులు పెట్టాలన్నారు. 'మీ కుటుంబ చరిత్ర అంతా రక్త చరిత్రే' అని జగన్పై మంత్రి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సీతారామాపురంలో రెండు పార్టీల మధ్య గొడవ జరగలేదని, రెండు కుటుంబాల మధ్య గొడవ జరిగిందన్నారు.ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ జగన్ మాట్లాడుతుంటే దయలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని, బాబాయ్ హత్య జరిగినా రక్త చరిత్ర అని టిడిపి పై ఆరోపించారని, బాబు, లోకేష్ ను విమర్శించే హక్కు జగన్ కు లేదన్నారు. డాక్టర్ సుధాకర్, అబ్దుల్ సలాం కుటుంబం చనిపోతే ఎందుకు రాలేదని నిలదీశారు. మాటకు రెడ్ బుక్ ఒకటే కనిపిస్తుంది, ఇంకా రెడ్ బుక్ తెరవలేదని ఎంపి బైరెడ్డి శబరి పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణ వల్లే మర్డర్ జరిగిందన్నారు. జగన్ ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలని హితవు చెప్పారు. నంద్యాలలో కానిస్టేబుల్ సురేంద్ర మర్డర్, అబ్దుల్ సలాం సూసైడ్ ఘటనలు జరిగినప్పుడు జగన్ నంద్యాలకు ఎందుకు రాలేదు? అని అఖిలప్రియ ప్రశ్నించారు. నంద్యాల శిల్పా వెంచర్లో ఓ మైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్య చేస్తే జగన్ ఎందుకు స్పందించలేదన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ చుట్టూ ఉన్న నాయకులు మైండ్ క్రిమినల్ మైండ్ అని శివ రాజకీయాలు చేయడంలో వారికి సాటి ఎవరూ లేరని వారి పార్టీ పుట్టిందే శివ రాజకీయాల పైన అని వైఎస్ఆర్సిపి నాయకులపై విరుచుకుపడ్డాడు . ఎవరికీ భయపడే ప్రసక్తి లేదని ఇక్కడ ఉండేది బుడ్డా రాజశేఖర్ రెడ్డి అని హెచ్చరించారు . మా కుటుంబం రాజకీయాల్లో 50 సంవత్సరాల నుంచి ఉందని ఏ విషయం చర్చించడానికి అయినా మేము రెడీ అని సవాలు విసిరారు నందికొట్కూరు ఎమ్మెల్యే గీతా జయసూర్య మాట్లాడుతూ రాజకీయాలు అంటే హుందాగా చేయాలే తప్ప ఇలా శివ రాజకీయాలు చేయకూడదని భవిష్యత్తులో జగన్ అరాచకాలని బయటకు తీస్తామని వారు వెంట తిరిగే నాయకులు ఎవరైతే తప్పు చేసి ఉంటారో వారిని కచ్చితంగా చట్టం శిక్షిస్తుందని తెలియజేశారుఈ సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఏజెన్సీ స్థానిక ప్రజాప్రతినిధులకు జగన్ తాయిలం...

**దక్షిణ భారత యాత్రకు పంపుతున్న వైనం**

అమరావతి,ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విజయం ఏమంత తేలిక కాదని వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్రెడ్డికి అర్థమైపోయింది.దాని పరిధిలోని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో. వైసీపీకి పూర్తి మెజారిటీ ఉన్నా.. పదికి పది స్థానాలను టీడీపీ కూటమి గెలుచుకోవడం మింగుడుపడడం లేదు. దీంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటర్లుగా ఉన్న వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను కాపాడుకునే ప్రయత్నాల్లో పడ్డారు. టీడీపీ కూటమికి వారెవరూ అందుబాటులో లేకుండా కుటుంబాలతోపాటు దక్షిణ భారత యాత్రకు పంపుతున్నారు.ఇప్పటికే అరకు, పాడేరు నియోజకవర్గాలకు చెందినవారిని బెంగళూరు తీసుకెళ్లినట్లు వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇక పెందుర్తి, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు తమ కుటుంబసభ్యులతో గురువారం తాడేపల్లి నివాసానికి తరలివచ్చారు. వారినుద్దేశించి జగన్ మాట్లాడుతూ. ప్రత్యర్థి పార్టీలు ఐదు లక్షలు ఇస్తాం. పది లక్షలు ఇస్తామని బేరసారాలు చేస్తాయని. వాటికి లొంగిపోయి అమ్ముడుపోవద్దని సూచించారు.

## పంట వివరాల నమోదు తప్పనిసరి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09-ఖరీఫ్ లో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు వ్యవసాయ సిబ్బందితో పంటల వివ రాలు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు సూచించారు. శుక్రవారం ఆయన కానాల. పుసులూరు గ్రామంలో రైతులకు పంట నమోదు కార్యక్ర మంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ రాయితీలు, సంక్షేమ పథకాలు అందాలంటే రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసు కోవాలన్నారు. సెప్టెంబర్ 15 లోపు వందశాతం పంట నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు కార్యక్రమంలోవ్యవసాయ అధికారులు. సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09-ప్రకృతికి దగ్గరగా జీవిస్తున్న చెంచు, సుగాలి, ఎరుకల, యానాది తదితర జాతుల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్, ఎస్టీసెల్ అధికార ప్రతినిధి స్వామి నాయక్, రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బాలనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు శ్రీనివాస్ నాయక్, దాసు నాయక్, ఎస్ రామచంద్రుడు, జవహర్ నాయక్, గోపాల్ నాయక్, చిటికెల సలోమి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ చెంచు, సుగాలి, యానాది, ఎరుకల తదితర జాతుల జీవన ప్రమాణాల పెంపుదలకు అందరం కలిసికట్టుగా ఉమ్మడి ప్రయత్నం చేయాలన్నారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం 1994 సంవత్సరంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. సంఘ నాయకులు వివరించిన సమస్యలన్నీ నోట్ చేసుకున్నామని వాటన్నిటిని నిశితంగా పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడి బానిస కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తొలుత మహానంది, అహోబిలం, పాణ్యం ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు చక్కటి నృత్య ప్రదర్శన ప్రదర్శించారని మరిన్ని మెళుకువలు నేర్చుకొని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ప్రదర్శనలు ఇవ్వాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్, అన్ని కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం తొలి శుక్రవారం ప్రత్యేక పూజలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09- శ్రావణ మాసం పంచమితో కూడిన తొలి శుక్రవారం సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మహానంది క్షేత్రంలో శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు,పూలంగిసేవ, మహాలక్ష్మి హోమం వైభవంగా నిర్వహించారు . భక్తులకు ప్రత్యేక ప్రసాదములు పంపిణీ చేశారు.శ్రావణ తొలి శుక్రవారం ఉభయదాతలు వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు



# ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నాం..

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్.. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డితో కలిసి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌ను పరిశీలించిన మంత్రి భరత్.. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించి యాజమాన్యం, పరిశ్రమల శాఖ అధికారులతో మంత్రి సమావేశం**







విభారే న్యూస్. ఆగస్టు 9. కర్నూల్ ప్రతినిధి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి ఆయన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్‌ను పరిశీలించారు. అంతకుముందు ఎయిర్‌పోర్టు సమీపంలో టిడిపి ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు ఇండస్ట్రియల్ జోన్‌కు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. కొందరు దుండగులు శిలాఫలకం ధ్వంసం చేయడాన్ని ఆయన ఖండించారు. ఆ తర్వాత ఇండస్ట్రియల్ జోన్‌కు వెళ్లి అధికారులతో మాట్లాడారు. నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఐఐసీ అధికారులతో చర్చించారు. అనంతరం జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించి ఫ్యాక్టరీ యాజమాన్యం, ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలను మంత్రి టి.జి భరత్, ఎమ్మెల్యే చరితారెడ్డికి ఫ్యాక్టరీ యాజమాన్యం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సీఎం అవ్వడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన పరిశ్రమలు మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు. తమ టిడిపి ప్రభుత్వం అభివృద్ధే మంత్రంగా ముందుకు వెళుతోందని చెప్పారు.

గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం.. మళ్లీ టిడిపి ప్రభుత్వం రావడంతో ఇప్పుడున్న ఫ్యాక్టరీని మరింత విస్తరించేందుకు ముందుకొస్తోందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ సహకారం లేకపోవడంతో జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం నెమ్మదిగా సాగిందన్నారు. ప్రభుత్వం తరుపున ఫ్యాక్టరీకి అందించాల్సిన విద్యుత్, వాటర్, రైల్వే సైడింగ్స్ ఏదీ గత ప్రభుత్వం చేయలేదన్నారు. పారిశ్రామికవేత్తలందరితో చర్చలు జరుపుతున్నామని.. వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వారందరూ ఆసక్తిగా ఉన్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీ నుండి వెళ్లిపోయిన ఓ పరిశ్రమ చెన్నైలో రూ.3 వేల కోట్లతో ప్లాంటును ఇప్పుడు నడుపుతుందని తెలిపారు. మళ్లీ మన రాష్ట్రానికి రావడానికి వాళ్లు ఆసక్తిగా ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్ లో మౌలిక సదుపాయాల కల్పనకు 1800 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ గ్రీన్ జోన్‌లో ఉందని, ఓర్వకల్లు రెడ్ జోన్‌లో ఉండటంతో ఎలాంటి పరిశ్రమలైనా ఇక్కడ ఏర్పాటుచేయొచ్చన్నారు. ఇలాంటి చోట మౌలిక సదుపాయాలు బాగా కల్పిస్తే ఓర్వకల్లులో పరిశ్రమలు భారీగా ఏర్పాటయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకే బెస్ట్ కన్సల్టెన్సీతో మాట్లాడి ఇండస్ట్రియల్ జోన్లో సమస్యలేమైనా ఉంటే గుర్తించి సరిచేసుకుంటామన్నారు. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు కొనసాగుతుందని.. పారిశ్రామికవేత్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఏపీని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతామన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్లో పెట్టుబడులు ఊహించిన దానికంటే ఎక్కువగానే వస్తాయన్నారు. ఇక్కడ నీరు, విద్యుత్, రోడ్లు, రైల్వే లైన్ ఇతర సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, ఇక్కడ అనేక పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా ఈ గ్రామాలలోని యువతకు ఉద్యోగావకాశాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ ఎండి కొయాంక, కర్నూల్ ఆర్డీవో శేషిరెడ్డి,ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జిఎం మారుతి ప్రసాద్, ఓర్వకల్లు తహసిల్దార్ వెంకటరమణ, ఇండస్ట్రియల్ ఏఈ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా నినాదంతోనే మనకు స్వాతంత్ర్యం

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె బాబురావు

విభారే న్యూస్.ఆగస్టు 9. కర్నూల్ ప్రతినిది క్విట్ ఇండియా నినాదం తోనే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె బాబురావు గారు స్పష్టం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 83 వ క్విట్ ఇండియా దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి కార్యకర్తల సమావేశంలో కార్యకర్తల నుద్దేశించి ప్రసంగించారు 1942 జూన్ నెలలో మహారాష్ట్రలోని ముంబై నగరం వాగ్దా ప్రాంతంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో క్విట్ ఇండియా తీర్మానాన్ని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ప్రతిపాదించగా సర్దార్ వల్లభాయ్ పటేల్ తీర్మానాన్ని బలపరచారని భారతదేశంలో వదిలి వెళ్ళండి అని 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ ఆంగ్లేయులకు అల్టిమేటం ఇచ్చాడని గాంధీజీ పిలుపు మేరకు మరుసటి రోజు ఆగస్టు 9న క్విట్ ఇండియా అంటూ లక్షలాదిమంది కాంగ్రెస్ శ్రేణులు ప్రజలు నినాదాలతో రోడ్లపైకి వచ్చారని అదే క్విట్ ఇండియా ఉద్యమంగా పేరుగాంచిందని ఆగస్టు 9వ తేదీన జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించడ మయినదని అంతవరకు అహింసావాదం సిద్ధాంతాన్ని అమలు పరిచిన కాంగ్రెస్ డూ ఆర్ డై తీర్మానంతో ఉ ద్యమాన్ని ఉధృతం చేసి మహాత్మా గాంధీ గారికి నాయకత్వ బాధ్యతలు అప్పగించిందని ఎక్కువగా పట్టణ ప్రాంతాలలోనే జరిగిందని తూర్పు రాష్ట్రాలైన కర్ణాటక మహారాష్ట్రలో ఈ ఉద్యమం సాగిందని క్విట్ ఇండియా ఉద్యమం వల్ల బ్రిటిష్ వారికి భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వకుండా ఉండలేమని తెలిసిపోయిందని సరిగ్గా 5 సంవత్సరాలకే క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని






భారతీయులు కలలు కన్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15 వ తేదీన సిద్ధించిందని దేశానికి స్వాతంత్ర్యం రావడానికి మూలకారణం క్విట్ ఇండియా ఉద్యమమే అని బాబురావు తెలియజేశారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల శ్రీ మహాత్మా గాంధీ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ముందు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బాబురావు పార్టీ పతాకమును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరుగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, కోఆర్డినేషన్ చైర్మన్ అనంతరత్నం మాదిగ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల డిసిసి ఉపాధ్యక్షులు రియాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, అధికార ప్రతినిధి బి రామాంజనేయులు, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ సుభాన్, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాద్రి బాషా, డిసిసి కార్యదర్శులు బి సుబ్రహ్మణ్యం, యు శేషయ్య, మాజీ కార్పొరేటర్ ఎం శివానంద్, ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు కాంగ్రెస్ నాయకులు అన్వర్ భాష మహిళా కాంగ్రెస్ కె వెంకటలక్ష్మి ఆర్ మద్దమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కోసం మునికోటి ప్రాణ త్యాగం మరువలేనిది

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు

విభారే న్యూస్. ఆగస్టు 9. కర్నూల్ ప్రతినిధి.రాష్ట్రానికి ప్రత్యేక హోదాకై మునికోటి ప్రాణ త్యాగం మరువలేనిదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునికోటి చిత్రపటమునకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ప్రధాని మోదీ ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు నాడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ఆత్మార్పణ చేశారని చాలామంది త్యాగాలు చేశామని చెప్పుకోవచ్చు కానీ ప్రాణ త్యాగం చేయడం గొప్ప అని మునికోటి గారి త్యాగం మరువలేనిదని నేటి రాజకీయ పార్టీలు అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రానికి ప్రత్యేక హోదా గురించి మాట్లాడే ధైర్యమే లేదని బిజెపికి లొంగి పని చేస్తున్నాయని బిజెపికి సరైన ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయే అని ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీరుతుందని, పన్నుల భారం తగ్గుతుందని, పరిశ్రమలు ఏర్పడతాయని, ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన పార్టీలు ప్రత్యేక హోదాకై పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. మునికోటిని స్ఫూర్తిగా తీసుకొని హోదా కోసం పోరాడాలని మునికోటి ఆత్మకు శాంతి చేకూరేలా జాతీయ నాయకులు శ్రీ రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్రంలో షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తప్పకుండా లభిస్తుందని బాబురావు గారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎస్ ప్రమీల, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాద్రి బాషా, డిసిసి కార్యదర్శులు బి సుబ్రహ్మణ్యం యు శేషయ్య కాంగ్రెస్ నాయకులు రత్నం మొదలగు వారు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190